**207 వ అధ్యాయం**

## ٢٠٧ - بَابُ تَجُوزُ صَلاةُ الضُّحَى مِن ارْتِفَاعِ الشَّمْسِ إِلَى زَوَالِهَا وَالأَفْضَلُ أَنْ تُصَلَّى عِنْدَ اشْتِدَادِ الْحَرِّ وَارْتِفَاعِ الضُّحَى

## సూర్యుడు ఆకాశంపైకెక్కి నప్పటినుంచి నడినెత్తి నుండి వాలేవరకు మధ్యలో ఎప్పుడైనా చాష్త్ నమాజ్ చేసుకోవచ్చు, అయితే బాగా పొద్దెక్కిన తర్వాత ఎండ కాస్తున్నప్పుడు చేయటం ఉత్తమం

١١٤٤ - عن زيدِ بن أَرْقَمَ رَضيَ اللهُ عَنْهُ، أَنَّهُ رَأَى قَوْماً يُصَلُّونَ مِنَ الضُّحَى، فقالَ: أَمَا لَقَدْ عَلِمُوا أَنَّ الصَّلاةَ في غَيْرِ هذِهِ السَّاعةِ أَفضَلُ، إنَّ رسولَ اللهِ ﷺ قالَ: «صَلاةُ الأَوَّابِينَ حِينَ تَرْمَضُ الفِصَالُ». رواه مسلم. «تَرْمَضُ» بفتح التاء والميم وبالضاد المعجمة، يعني: شدة الحرّ. «وَالفِصَالُ» جَمْعُ فَصِيلٍ وَهُوَ: الصَّغِيرُ مِنَ الإِبِلِ.

1144. హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) కథనం ప్రకారం కొంతమంది చాష్త్ నమాజ్ చేస్తుండగా చూసి తను ఇలా అన్నారు: జాగ్రత్త! ఈ నమాజును ఇప్పుడు కాకుండా వేరే సమయంలో చేయటం ఉత్తమం అన్న సంగతి వీరికి బాగా తెలుసు. నిస్సందేహంగా దైవ ప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: (పాపాల నుండి) మరలేవారి (అవ్వా బీన్‌ల) నమాజు, ఎండతీవ్రతకు గున్న ఒంటెల కాళ్ళు కాలినప్పుడు చేయ బడుతుంది. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

చాష్త్ మరియు ఇష్‌రాఖ్ రెండూ వేర్వేరు నమాజులని చెప్పేవారు ఈ హదీసునే నిదర్శనంగా చూపిస్తారు. సూర్యుడు ఆకాశాన ఒక ఈటెంత పైకెక్కిన తర్వాత ఇష్‌రాఖ్ నమాజు చేసుకోవాలనీ, ఆ తర్వాత ఎండ తీవ్రమై పశువుల కాళ్ళు కాలే సమయంలో చాష్త్ నమాజు చేసుకోవాలని వీరు అభిప్రాయపడతారు. మరో విషయం ఏమిటంటే చాలామంది జనం 'సలాతుల్ అవ్వాబీన్' విషయంలో అపార్థానికి లోనై ఉన్నారు. సాధారణంగా ప్రజలు మగ్రిబ్ తర్వాత ఆరు రకాతుల నఫిల్ నమాజు చేయటాన్ని సలాతుల్ అవ్వాబీన్‌గా తలపోస్తారు. ఓ బలహీన (జయీఫ్) హదీసు ఆధారంగా ఈ ఆచరణ ప్రచారంలోకి వచ్చిందన్న విషయం గమనార్హం. మరి చూడబోతే సదరు ప్రామాణిక హదీసులో చాష్త్ నమాజునే అవ్వాబీన్ నమాజ్‌గా పేర్కొనటం జరిగింది. దీనిద్వారా బోధపడేదేమిటంటే సలాతుల్ అవ్వాబీన్ అనే పేరుతో ప్రత్యేక నమాజు ఏమీ లేదు. చాష్త్ నమాజుకు మరో పేరే సలాతుల్ అవ్వాబీన్.